# దుస్తులపై మరకలు తొలగించటం ఎలా?

* సిరా మరకలు :

1. సిరామరక పడినచోట వెంటనే నీటితో కడిగి మరకపై నిమ్మకాయరసం వేసిరుద్ది వెంటనే ఉప్పుతో రుద్దిన మరక మాయి మవుతుంది

2. సిరామరక పడినచోట నీటితోకడిగి పాలతో మరకపై బాగా రుద్ది తర్వాత సబ్బుతో ఉతికినా కూడ మరకపోతుంది.

3 సిరామరకపై పొటాషియంపెర్మాంగనేటుతో రుద్ది, తర్వాత ఆగ్జాలిక్ ఆమ్లములో ముంచి గ్లాస్ రాడ్ తో రుద్దిన మరక మాయ మవుతుంది.

* పసుపు మరకలు :

1 పసుపు మరకలు సబ్బురుద్ది, స్పిరిట్ తో బాగా పులిమి ఎండల్లో ఆరవేసిన మరక పూర్తిగా పోతుంది.

* కాఫీ. టీ మరకలు :

1 టీ, కాఫీ మరకలు పడిన వెంటనే నీటిలో బాగా పులిమి మరకపై బట్టలసోడాను లేక బోరాక్సు పొడరునువేసి బాగా రుద్ది వేడినీటిలో సబ్బుతో ఉతికిన మరకపూర్తిగా మాయమవుతుంది

2. ఒక టేబుల్ స్పూన్ బ్లీచ్ వేసిన నీటిలో సుమారు 15 నిముషాలు నాన వేసి నెమ్మదిగా ఉతికినా మరకలు పోతాయి

* నూనె మరకలు :

నూనెమరకలను సబ్బుతో రుద్ది వేడి నిటితో ఉతికిన తరువాత అప్పటికీ మరక పోకున్నట్లయిన కొద్దిగా పెట్రోలువేసి రుద్ది నీటిలో ఉతికిన నూనె మరక తొలగిపోవును.

* కాటుక మరక :

1 కొంత కొబ్బరినూనెలో నానబెట్టి తర్వాత సబ్బుతో ఉతికిన కాటుక మరక పోతుంది.

— జి లక్ష్మీకాంతం.

దానివి. ఇక్కడ నువ్వే లేకపోతే, నాబోటి వృద్ధ బాటసారికి ఈ వేళప్పుడు ఎవరు ఆదుకునేవారు చెప్పు? ఈ ఎర్రని వేసవి ఎండలో నల్లిలాగా మాడి చచ్చేవాణ్ణి! నువ్వు దయ తల్చావు గనకనే బ్రతికిపోయాను నీ నూతిలోని నీళ్లను త్రాగాను గనకనే యీ భూమ్మీద మళ్లీ యిన్ని నూకలు మిగిలాయి చంటివాణ్ణి కాపాడినట్లు కాపాడావు తల్లీ! తల్లి ఋణం ఎలా తీర్చుకోలేమో; అలాగే నీ ఋణం కూడా తీర్చుకోలేం తల్లీ!'' — అని నన్ను సాక్షాత్తూ తల్లిగా భావించి, కృతజ్ఞత చెప్పుకుని హాయిగా వెళ్లిపోయాడు

ఆ వృద్ధబాపడి కృతజ్ఞతా పూర్వకమైన వాక్సుధా ధారలకు నా శరీరం యావత్తూ పూరాకులు తొడిగినట్లు పులకరించి, పరిపూతమైంది. ఎన్ని జన్మల సుకృతమో గానీ, ఇన్నాళ్లకు ఓ బ్రాహ్మణుని కృతజ్ఞతకు పాత్రురాలినైనానని ఆ రోజంతా ఆనంద పడ్డాను. ఇప్పటికీ ఆ ఆనందాన్ని మరవలేను!

నేను ఇలా పెరుగుతున్న చెట్టులాంటి మనిషినవుతున్నా; ఎన్నో విషయాలు నాకు అనుభవాలైనాయి. నా యింటి చుట్టూ ఉన్న పొలాలలో పనిచేసే ఆడా—మగా కూలీలు మధ్యాహ్నం అన్నాలు తినడాలు నా యింటి ప్రాంగణంలోనే జరిగేవి. తమతమ క్షేత్రాలను అజ్మాయిషీ చేసుకోవాలని వచ్చే కామందులు, నా ఆవరణలోనే కూర్చొని, చుట్టలు కాల్చుకుంటూ, కాలక్షేపం చేసేవారు. ఆ ఊరికి వచ్చే దోసకాయలబళ్లూ, చిలకడ దుంపల బళ్లూ; కంద, పెండలం, ఉల్లిపాయలబళ్లూ నా ఆవరణలోనే దించుకుని, మా నూతి నీళ్లే త్రాగుతూ—తమతమ వ్యాపారాల్ని చేసుకుని వెళ్లేవారు.

పగలంతా — నా ఆవరణలో ఓ వైపుగా—దిక్కూ మొక్కూలేని బిచ్చగాళ్లూ, గాజుల బత్తుళ్లూ; గారడీవాళ్లూ; ఈతాకుల చాపలల్లుకునేవాళ్లూ, తమకో జీవితం వుందని తెలీని పశువులూ; తమకే జీవితమూ లేదని తిరిగే కోళ్లూ; కుక్కలూ; తమకు అసలు ఏ జీవితమూ వద్దని ఎగిరే కాకులూ; పిచ్చికల మందా; గోరువంకల గుంపూ వుండేవి.

మరొకవైపుగా—వ్యవసాయపు పనిముట్లు చేసే కమ్మరి కొలిమి నిప్పురవ్వల్ని చిమ్ముతూ వుండేది. దానికి అల్లంతదూరంలో ఇద్దరు వడ్రంగివాళ్లు నాగళ్లు చేస్తో, దుంపలు చెక్కుతో; కండల్ని కరిగించుకుంటూ వుండేవారు. ఒక్కోసారి ఆ వూరి పెద్దలు నాణ్యంగా మాట్లాడుకుంటూ, నవ్వుకుంటూ వుండేవారు అప్పుడు నా ఆతిథ్యం — ఎప్పటికీ యిలాగే గొప్పగా వుండాలనిపించేది. నాకు నేను ఈ దృశ్యాలకి గర్వపడేదాన్ని. ఇంతకంటే గొప్ప పని; సత్కార్యం యింకెవరు చేయగలరని విర్రవీగేదాన్ని. ఏమిటో ఆ సంతోషం; ఆ ఆనందం నన్ను ఎంతో సుఖపెట్టేది. ఎందుకో?

ఇహ రాత్రిళ్లు నాకు కలిగే ఆనందం; తృప్తి వర్ణనాతీతం. పగలంతా కష్టించి వచ్చిన వారంతా నాగృహ ప్రాంగణంలో ఆదమరచి నిద్రిస్తూ — హాయిని పొందుతూ వుండేవారు. పశువులు ఎక్కడెక్కడో మేసివచ్చి నెమరు వేసుకుంటూ సంతృప్తి పడుతూ వుండేవి. ఏవేవో పక్షులు చెరిసగం రాత్రి అయ్యేవరకూ కబుర్లు చెప్పుకుంటూ, కూనలతో ఆడుకుంటూ; వాటి వాటి జీవనపోదుల్ని గురించి తర్కించుకుంటూ; తగాదాలు పడుతూ; సంతోషానికి కేరింతలు కొడుతూ; బాధలకు మూల్గుతూ— విలపిస్తూ వుండేవి. కొన్ని ఆనందం పట్టలేక చెంగున ఆకాశాని కెగిరిపోయి — అలా అలా తిరిగివచ్చి చేరేవి. రెక్కలు వచ్చీ రాని పక్షులు ఆకుల మాటునా, కొమ్మలమీద గెంతుతూ తెగ సందడి చేస్తూ వుండేవి. పగలు మనుషుల సందడీ, రాత్రిళ్లు పక్షుల గలభా నన్ను తీర్చలేని సుఖంలో ముంచెత్తుతూ ఉండేవి ఈ సుఖంలో, ఈ ఆనందంలో — జానపదులు వంటలు చేసుకున్నాక, యింత తిన్నాక, వారు పాడే పాటలూ; పదాలూ విని తన్మయం చెందే దాన్ని.

చీకటి బిరుసెక్కుతూన్న కొద్దీ వయస్సులోని కోడెకారు చిన్నవాళ్లు, చీకటి దట్టంగా అలుముకున్న చోటుకి చేరి, చిన్న చిన్నగా సరసాలాడుకుంటూ, కులుకుతూ — శరీరాల్నీ, కోర్కెల్నీ; బెంగల్నీ వెచ్చబెట్టుకునేవారు. ఒక్కోసారి ఆ వూరిలోని వారు కూడా అక్రమ సంబంధీకులైన వారై — నా ప్రాంగణంలో చిక్కగా వ్యాపించిన చీకటి తావుకి చేరి, కక్కుర్తి సుఖానికి కాపలి పట్టేవారు. ఎల్లప్పుడూ చీకట్లో మంచి పనులే జరిగాలనీ, జరుగుతాయనీ అనుకున్న నేను, ఇలాంటి కృత్యాలు చూసి భయపడేదాన్ని. 'అవకాశం, పరిస్థితిని బట్టి మంచీ కావొచ్చు; చెడూ కావొచ్చు — అని అప్పుడనిపించింది నాకు భార్యాభర్తలు, గానీ, అక్రమ సంబంధీకులైన ఓ ఆడా — మగా గానీ చీకట్లోనే ముద్దూ

— ముచ్చటగా తీర్చుకున్నప్పటికీ, పిలిచే పేర్లలో తేడా వుందని కూడా అప్పడే తెలిసింది. నాకు వయస్సు పెరుగుతున్నకొద్దీ, ఎన్నో అనుభవాలు యిలా నా గుండె చేరువకు వచ్చాయి.

ఒక్కటి మనవి చేస్తాను చాలా ఏళ్లనాటి మాట. నా కళ్లతో చూసిన సంఘటనే చెప్తాను అప్పడే — నా జీవితంలో మొట్ట మొదటి సారిగా మా ట్లాడా ను కూడా వినండి ...

"నా ఈ విస్తృతమైన గృహ ప్రాంగణం లోనే, ఓ బ్రాహ్మణ బాలుడు ఉదయమూ, సాయంత్రమూ వేదాధ్యయనంచేస్తూ, వారాలు గడుపుకుని తింటూ కాలక్షేపం చేస్తూవుండే వాడు. అతనికి జీవితంలో—చూస్తూంటే— ఎవ్వరూ లేరనిపించేది. ఎంతగానో ఆత్మ సంవేదన అనుభవిస్తూండే వాడు. నిజంగా ఎవ్వరూ లేనట్లుగానే! ఒక్క భగవం తుడే ఉన్నట్లుగానే జీవిస్తూండేవాడు. ఎప్పడూ—తన జీవితంగురించి కంటే కూడా, తన చదువుపట్లనే శ్రద్ధ కనబరుస్తూ ఘన, జటల్ని వల్లె వేస్తూ వుండేవాడు. అలాంటి ఆ కుర్రవాడు గురుకులంలో వేదాధ్యయనం కొన్నాళ్ళకి పూర్తి చేసుకుని, జీవనోపాధికై విశాల ఇలలోకి వెడుతూ—నాకు నమస్కరించి ఎటోవెళ్లి పోయాడు. అప్పటికి అతనివయస్సు దాదాపు పాతికేళ్లు వచ్చి వుంటాయి.

తర్వాత మళ్లీ పాతికేళ్లకు ఆ బ్రాహ్మ ణుడే నాకు హఠాత్తుగా కనిపించాడు మనిషి చాలా చిక్కిపోయి ఉన్నాడు. మనస్సు కూడా ఎందుకో చితికిపోతూ ఉన్నట్లు కనబడింది. అతణ్ణి—మొదట నేను సరిగా గుర్తించలేక పోయాను-నా దృష్టి మాంద్యంవల్లా; బుద్ధి మాంద్యంవల్లనూ; అతనే ఎక్కడనుండో వస్తూ—వస్తూ—నాదగ్గరకొచ్చి,— "గుర్తు లేనా"! అంటూ తేరిపారచూశాడు. నాకు అప్పటికి, అతని కంఠస్వరం వల్ల బాగా జ్ఞాపకం వచ్చిన వాడై, గుర్తుపట్టి నవ్వాను. అప్పడతను సంతోషపడుతూ—

"మళ్లీ ఈ వూరికి పనుండి వచ్చాను. సాయంత్రంలోగా ఆ పని పూర్తి చేసుకుని యింటికి తిరిగివెళ్లి పోవాలి; వర్షాకాలంగదా! ఏవేళటప్పడు వాన పడుతుందో చెప్పలేను. త్వరగా వెడతాను... సెలవు"—అనేసి చక్కా వెళ్లిపోయాడు-ఆ వూరిలోకి.

'శుభం'—అని దీవించాను.

అతను అటు వెళ్లిన కొద్ది సేపటికి, చూస్తూ చూస్తూ వుండగానే, ఆకాశమంతా కారుమేఘాచ్ఛాదితమైంది. శ్రావణమేఘాలు కరుళ్లు కరుళ్లుగా వ్యాపించి, భయానక వాతావరణాన్ని సృష్టించాయి. పెద్దగా గాలి వీచడం సాగింది. చిన్న చిన్నగా సాగిన చినుకు పెద్దదైంది. క్రమంగా ఆ పెద్ద చినుకు ధారాపాత మైంది. చుట్టుప్రక్కల దృశ్యా లన్నీ మూసుకు పోయాయి. నిర్విరామంగా వర్షం కురుస్తో వుంది. అలా సాయంత్రం వరకూ వాన సాగుతూనే వుంది. చీకటి ఇంతలో చిత్రంగా వర్షాన్ని కబళించేసింది. చుట్టూ





MFGRS **PHARMA-MEDICO (INDIA) PVT. LTD.** BOMBAY-60-NB


ఏజెంట్లు: (1) సిటి ఫార్మా డిస్ట్రిబ్యూటర్సు,
భావనారాయణ వీధి, విజయవాడ-1 (ఆం. ప్ర.)
(2) ఫార్మా ట్రేడర్సు (హైదరాబాద్),
కందస్వామి రోడ్, సుల్తాన్ బజార్, హైదరాబాదు (ఆం ప్ర.)

**గృహిణులకు వరప్రసాదము**

అతి త్వరితంగా పూరీలు, చపాతీలు, పత్రిలు తయారుచేయుటకు ఆధునిక సాధనము —

**ప్రీతి ప్రెస్ ప్యాక్**

కొడుపు, వత్తైము అవసరంలేదు. మెత్తని పూరీలు చపాతీలు మరియు పత్రిలు క్షణాల్లో తయారుచేయవచ్చు




ARIES PK

*Manufactured and marketed by*

**P. KESAVAN & COMPANY**

**P B. No.1129 T D. Road, Ernakulam, Cochin-11.**

ఉన్న ప్రకృతిని కలవాలసంగా కమ్మేసింది. చీకటే చివరకు వర్షమై కురవ సాగింది. ఆ వూరిలో వెలిగించిన దీపాలు కనిపించీ — కనిపించకుండా ఆ వర్షాపాతంలో దృగ్గోచర మవుతున్నాయి.

నేను ఈ దృశ్యాన్ని యిలా చూస్తూండ


దీర్ఘ రోగులకు ఉత్తమ వైద్యము



నపుంసకత్వము, శుక్ల నష్టము, హస్తప్రయోగము, అసంతృప్తి, ఉబ్బు సము (దమ్ము), బోద కాళ్ళు, చెవుడు, కడుపు నొప్పి, కుష్టు, చర్మవ్యాధులు ఉత్తరాల ద్వారా కూడా చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల, డా దేవర, బి. రోడ్, పోస్టు 551 తెనాలి, 9—డి, శివాజీస్ట్రీట్, మద్రాసు—17

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మద్రాసు—17

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స
అవసరముండదు!
Bensons 2141 TEL




గానే—ఆ బ్రాహ్మణుడు అంత వర్షంలోనూ, బురద కాళ్లతో, తడిసిన గుడ్డలతో — నీరు కారుకుంటూ నా చెంతకు చేరాడు.

నాకు జాలి వేసింది.

అతను — బిక్కమొహంతో —

"వెళ్లిన పనికాలేదు"—అని నా మొహం వంక చూస్తూ గాపురుమన్నాడు — జీవితాన్ని నిర్దయగా వదులుకున్న మనస్సు లాగా!

"ఏం పనీ?"—అని నేను అడుగుదామని అనుకుంటూవుండగా—అతనే ప్రారంభించాడు.

"నీ దగ్గరనుండి వెళ్లిన తర్వాత, ఓ బీద యింటి బ్రాహ్మణ పిల్లను వివాహంచేసుకుని, లేక లేక ఓ ఆడపిల్లని కన్నాను దానికి నీ పేరే పెట్టాను—'ఛాయ' అని! దానికిప్పుడు పెళ్లీడు వచ్చింది. ఇంతకాలం నేను పౌరోహిత్యం చేసుకుని బ్రతుకుతూ వచ్చాను. ఈ మధ్యనే అది పెద్దమనిషికూడా అయింది సంప్రదాయం ప్రకారం వివాహం చేయవలసిన తరుణంకూడా దాటింది అయినా చేయక తప్పదు గనుక, పూనుకున్నాను. ఈ ఊళ్లో నా మిత్రుడొకడు కట్నానికి సరిపడే సొమ్ముని ఉదారంగా యిస్తానని మాటయివ్వడం వల్ల, యివ్వాళ—యిలా బయలుదేరి వచ్చాను. తీరా నేను వాడింటికి వెడితే, వాడు భార్యా వియోగంతో, తీరని శోకదుఃఖంతో కుమిలిపోతూ ఉన్నాడు మూడో నాటి కర్మకాండ కూడా జరుగుతూ వుంది ఇవాళ. ఇక నాకు అడగ దానికి మనస్కరించక వెనక్కి తిరిగాను."—అని చెప్పాడు.

ఇంకా, అప్పటికి వర్షం కురుస్తూనేవుంది.

నేను—అతనికి ఎదురైన చిక్కుని గురించి ఆలోచనలో పడ్డాను—'పాపం!' అని అనుకుంటూ సానుభూతిగా!

ఇంకా వర్షం పడుతోంది—జోరుగా. కాసేపు నిశ్శబ్దం మా యిద్దరిమధ్యవ్యాపించి, విడిలిపోయింది. ఇలా విడలగానే—ఆవర్షంలోనే—

"మరి నే వెళ్లొస్తాను... సెలవు... కాస్త అప్పుడప్పుడూ నన్ను గుర్తుంచుకోవమ్మా! నువ్వేగదా మా అమ్మవి!" అన్నాడా బ్రాహ్మణుడు — వెడుతూ; వెడుతూ!

అతని ఆపేక్షకి; ఆప్యాయతకీ నా మనస్సు ద్రవీభూతమైంది. అతని కృతజ్ఞతకి నా హృదయం చిన్నగా నవ్వుకుంది.

అంత వర్షంలో — అతనలా నా గృహ

## కలలోన నా రాణి కనిపించింది ...

ప్రకాష్

కలలోన కనిపించి
దివిలోకి కొనిపోయి
మదినిండ, మల్లెం
వానలే కురిపించి,
నీ కొంటె నవ్వుల
బాటలో నడిపించి,
నీ వలపు మధువులే
కడు తీర త్రాగించి,
వేయి సార్లు దరిచేర్చి
ఎతలాగ పెంచేసి,
తెలియని లోకాల
విహరింప జేసేవు.
ఇంత జేసిన నీవు
ఒక్కసారిగా నన్ను,
నీ వెన్ను దన్నుల్లో
భువిలోకి నెట్టావు
పిదప
చేసావు నన్ను
బికారినే చేసేవు,
ఇది నీకు న్యాయమా ?
ఇది నీకు ధర్మమా ?
పలుక వేమి నా సఖీ !
ఉలుక వేమి ప్రియసఖీ

ప్రాంగణం వీడి, అల్లంతదూరం వెళ్లాడో, లేదో — నల్లని ఆకాశం రెండుగా చీలి, ఓ విద్యుల్లత వికృతంగా, జిగేలుమని మెరిసి, ఓ పెద్ద ఉరుము ఉరిమి — ఎక్కడో ఖణేల్మని పిడుగు పడింది. ఆ పిడుగుపాటుకి నా గుండె అదిరిపడింది. నా ఎనభైయేళ్ల జీవితంలో అంత భయంకరమైన ధ్వనిని ఎప్పుడూ వినలేదు. ఆ ఉజ్జ్వల కాంతిని ఎప్పుడూ చూడ్లేదు.

నేను మళ్లీ తేరుకుని చూసేసరికి — ఆ బ్రాహ్మణుడు శివకైవల్య పధం చేరుకున్నాడు.

అప్పుడే నా గొంతు పెగిలి — 'అయ్యో'— అన్నాను.

అప్పుడే నా గుండె పగిలి — "అమ్మో" అన్నాను.

అప్పుడే నా జీవనాడులు స్పందించి, రవ్వంత వూగి, రక్తం ఆగిపోయి, ప్రాణం క్షీణించి — 'భగవంతుడా!'—అని అరిచాను. అంతే .. తర్వాత ఏంజరిగిందో నాకు తెలీదు.

కొన్నాళ్లవరకూ ఆ బ్రాహ్మణుని మృత్యువాత నన్ను వేదనతో కలవర పెడుతూనే వుంది. ఆ నాటి నుండీ నేను, నా జీవితాన్ని గురించి కూడా 'జాతస్య మరణం ధ్రువం' — అని రూఢి చేసుకున్నాను

నా పేరు 'ఊడలమర్రి' —

నా ఆతిథ్యం 'చల్లని నల్లని నీడ' —

నా గృహ ప్రాంగణం 'నేను విశాలంగా విస్తరించుకు పోయిన కొమ్మల, రెమ్మల ఆవరణం —'

నా ధ్యేయం 'ఉపకారం'—

నా జీవితం 'ఓ చెట్టు.'